ఆలయాల అభివృద్ధికి కృషి చేస్తా

బోథ్ ఎమ్మెల్యేకు ఆహ్వాన పత్రిక అందజేస్తున్న ఆలయ కమిటీ సభ్యులు

తాంసి, జూన్ 14 : బోథ్ నియోజకవర్గంలోని ఆలయాల అభివృద్ధికి కృషి చేస్తానని ఎమ్మెల్యే జాదవ్ అనిల్ అన్నారు. శుక్రవారం ఎమ్మెల్యే స్వగృహంలో శ్రీమహాలక్ష్మీ ఆలయం పొన్నారి ఆరో వార్షికోత్సవ వేడుకలకు హాజరు కావాలని ఎమ్మెల్యేకు ఆహ్వాన పత్రిక ఆలయ కమిటీ ఆధ్వర్యంలో అంద జేశారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ ముచ్చ రేఖ రఘు, ఆలయ కమిటీ అధ్యక్షుడు కన్నాజి నర్సింగ్ చారి, లక్ష్మీనారా యణ , బీఆర్ఎస్ నాయకులు సిరిగిరి లక్ష్మీపతి, ఆనంద్, వెంకట రమణ, అండె అశోక్, హరివర్ధన్, చంద్రయ్య, మహేందర్, గండ్రత అశోక్ పాల్గొన్నారు.

నకిలీ విత్తనాలు విక్రయించొద్దు

రికార్డులు పరిశీలిస్తున్న జిల్లా వ్యవసాయాధికారి పుల్లయ్య

తాంసి(తలమడుగు), జూన్ 14 : రైతులకు నకిలీ, గుర్తిం పు పొందని, లూజ్ విత్తనాలు విక్రయించోద్దని ఆదిలాబాద్ జిల్లా వ్యవసాయాధికారి పుల్లయ్య అన్నారు. శుక్రవారం తల మడుగు మండలం సుంకిడి గ్రామంలో విత్తన దుకాణాలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులకు నాణ్యమైన విత్తనాలు ఎమ్మార్పీ ధరలతో, బిల్లులతో సహా ఇవ్వాలన్నారు. బిల్లులో విత్తన రకం, లాట్ నంబర్, ధర, ఎక్స్పైరీ తేదీ వివరాలు తప్పక నమోదు చేయాలన్నారు. విత్తనాలకు సంబంధించిన డ్రువీకరణ పత్రాలు, రిజిష్టర్, బిల్ బుక్కులు తప్పని సరిగా ఉంచాలన్నారు. కార్యక్రమంలో మం డల వ్యవసాయాధికారి మహేందర్, వ్యవసాయ విస్తరణాధి కారి సౌజన్య, సరిత, రవీనా పాల్గొన్నారు.

వెనకబడిన జిల్లాకు ఆసరా పింఛన్ ఇవ్వారా..?

ఎదులాపురం, జూన్ 14 : రాష్ట్రంలోని కేవలం వరంగల్, కరీంనగర్, రంగారెడ్డి, ఖమ్మం, నల్గొండ, మహబూబ్నగర్ ఉమ్మడి జిల్లాలకే ఆసరా దివ్యాంగుల పింఛన్ మంజూరు చేస్తారా.. వెనకబ డిన ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాకు మంజూరు చేయరా అని దివ్యాంగుల సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు బావునే నగేశ్ డిమాండ్ చేశారు. శుక్రవారం పట్టణంలోని ప్రెస్క్లబ్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో మే నెలకు సంబంధించిన ఆసరా పింఛన్ ఇంకా రాలేదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీ ప్రకారం దివ్యాంగులకు పెంచి ఇస్తామన్న రూ.6వేల పింఛన్ వెంటనే అమలు చేసి ప్రతి నెల మొదటి వారంలో ఇవ్వాలన్నారు. సమావేశంలో పట్టణ అధ్యక్షుడు దుపే శంకర్, కార్యదర్శి సంతోష్, జిల్లా ప్రధాన కార్యదర్శి ఉగ్గె నానయ్య, కన్నజి నగేశ్, చింతావార హన్మంతు పాల్గొన్నారు.

అమరుల స్తూపానికి స్థలం కేటాయించాలి

- ఆ తర్వాతే స్మృతి వనం ఏర్పాటు చేయాలి
- రాష్ట్ర ప్రభుత్వానికి తుడుందెబ్బ నాయకుల డిమాండ్



హీరాపూర్లోని అమరవీరుల స్తూపం వద్ద మాట్లాడుతున్న తుడుందెబ్బ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ గోడం గణేశ్

ఇంద్రవెల్లి, జూన్ 14 : ఆదిలాబాద్ జిల్లాలోని ఇంద్రవెల్లి మండలంలోని హీరాపూర్ సమీపం లోని అమరవీరుల స్తూపానికి ఎకరం భూమిని కేటాయించిన తర్వాతే అమరవీరుల స్మృతి వనం ఏర్పాటు పనులు ప్రారంభించాలని రాష్ట్ర ప్రభు త్వాన్ని తుడుందెబ్బ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ గోడం గణేశ్ డిమాండ్ చేశారు. శుక్రవారం అమ రువీరుల స్తూపం వద్ద తుడుందెబ్బ రాష్ట్ర కమిటీ, జిల్లా కమిటీ, డివిజన్ కమిటీ, మండల కమిటీ నాయకులతోపాటు సభ్యులు నివాళులర్పించారు. అనంతరం సమావేశం నిర్వహించి ఆదివాసీల హక్కులు, సమస్యలపై చర్చించారు. ఏజెన్సీలో 5వ షెడ్యూల్ ప్రకారం అన్ని హక్కులు ఆదివాసీ లకు కల్పించాలన్నారు. ఆదివాసీ గిరిజన హక్కు లను రాష్ట్ర ప్రభుత్వం విస్మరించిందన్నారు. ఈ ప్రాంతంలో ఏజెన్సీ డీఎస్సీని ప్రభుత్వం ప్రకటిం చాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో తుడుందెబ్బ రాష్ట్ర కమిటీ, జిల్లా కమిటీ నాయ కులు మైపతి అరుణ్కుమార్, గోడం గణేశ్, కోడప నగేశ్, ఉయిక సంజీవ్, పుర్కా బాపురావ్, సోయం రాందాస్, కుమ్ర రాంషావ్, వెట్టి మనోజ్, జుగ్నాక్ భరత్, పుర్కా చిత్రు, బాజీరావ్, పెందూర్ పుష్పరాణి, రేణుకాబాయి, సిడం గణ పతి, అరుణ్, నాయకులు పాల్గొన్నారు.

ఖాతాల నుంచి కాజేసిన డబ్బులు తిరిగి రైతుల చేతికి

కలెక్టర్కు కృతజ్ఞతలు తెలిపిన పత్తి రైతులు

బాధిత రైతులకు నగదు అందజేస్తున్న కలెక్టర్ రాజర్షి షా, ఎమ్మెల్యే పాయల్ శంకర్

ఎదులాపురం, జూన్14: ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలో పత్తి రైతుల ఖాతాల్లో నుంచి పోస్టల్ శాఖ అధికారి కాజేసిన డబ్బులను జిల్లా అధికారులు శుక్రవారం తిరిగి ఇప్పించారు. మూడు నెలల క్రితం సీసీఐకి పత్తి విక్రయించగా ఆ డబ్బులు రైతుల పోస్టాఫీసు ఖాతాల్లో జమయ్యాయి. వాటిని పోస్టల్ ఐపీపీబీ మేనేజర్ విజయ్జాదవ్ తన సొంత ఖాతాల్లోకి మళ్లించారు. రైతులు ఫిర్యాదు చేయగా కలెక్టర్ రాజర్షిషా, ఎస్పీ గౌష్ ఆలం వారికి భరోసా కల్పించారు. హైదరాబాద్, నుంచి ఢిల్లీ పోస్టాఫీస్ ఉన్నత స్థాయి అధికారులతో మాట్లాడి డబ్బులను తిరిగి వచ్చేలా కృషి చేశారు. ఈ మేరకు శుక్రవారం ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలోని పోస్టాఫీస్లో కలెక్టర్ రాజర్షి షా, ఆదిలాబాద్ ఎమ్మెల్యే పాయల్ శంకర్ సమక్షంలో రూ.1.15కోట్ల నగదును 76 మంది బాధిత రైతులకు అందిం చారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రైతుల డబ్బు లను కాజేసిన పోస్టల్ బ్యాంక్ మేనేజర్ విజయ్జాదవ్పై కేసు నమోదు చేసి జైలుకి పంపించినట్లు తెలిపారు. ఉన్నత స్థాయి పోస్టల్ అధికారులతో మాట్లాడి రైతులకు డబ్బులు వచ్చేలా కృషి చేశామన్నారు. ఇందులో ఎమ్మెల్యేతో పాటు పోస్టల్ శాఖ అధికారులు సహకారం అభినందనీయమని తెలిపారు. ఆన్ లైన్ మోసాలపై అప్రమత్తంగా ఉండాలని సూచించారు. అనం తరం ఎమ్మెల్యే పాయల్ శంకర్ మాట్లాడుతూ రైతులకు అతి తక్కువ సమయంలో డబ్బులు వచ్చేలా కలెక్టర్ కృషి చేయడం అభినందనీయమన్నారు. అనంతరం కలెక్టర్ రాజర్షి షాతో పాటు ఎమ్మెల్యేకు రైతులు మిఠాయిలు తినిపించి శాలువాతో సత్కరించారు.

స్కూల్ యూనిఫామ్స్ అందజేయాలి

భైంసాటౌన్, జూన్, 14 : ప్రభుత్వ పాఠశాలల విద్యార్థుల యూనిఫామ్లను రెండు రోజుల్లోగా అందజేయాలని నిర్మల్ అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్ అన్నారు. శుక్రవారం భైంసాతో పాటు మండలంలోని మహాగాం గ్రామంలో మహిళా సంఘాల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన స్కూల్ యూనిఫామ్ కుట్టు కేంద్రాలను ఆయన పరిశీలించారు. సరైన కొలతలతో కుట్టి యూనిఫామ్లను పాఠశాలలకు అందించాలన్నారు. కుట్టు పని వేగవంతం చేయాలని సూచించారు. ఆయన వెంట డీఆర్డీవో విజయలక్ష్మి, ఐకేపీ సిబ్బంది సుభాష్, లక్ష్మణ్ దత్తు తదితరులు ఉన్నారు.

శిఖం భూమి ఆక్రమణల తొలగింపు

సోన్, జూన్ 14: సోన్ మండలం సాకెర గ్రామ శివారులో గల సర్వే నంబరు 66లో కుంట శిఖం భూమిని అక్రమంగా లేఅవుట్ చేసి ప్లాట్లుగా తయారు చేయడంతో శుక్రవారం అధికారులు తొలగించారు. కలెక్టర్ ఆదేశాల మేరకు బౌండరీ హద్దులను గుర్తించి అక్రమంగా వేసిన ప్లాట్లను ఇరిగేషన్, రెవెన్యూ శాఖ ఆధ్వర్యంలో తొలగించారు. కుంటకు సంబంధించిన సర్వేనంబర్ హద్దులు గుర్తించి హద్దులు లేనిచోట ఇరిగేషన్ అధికారులు సరిహద్దు రాళ్లను వేసి జేసీబీతో కందకాన్ని తీశారు. శిఖం భూమిలో చొరబడిన, తీసుకుంటే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని అధికారులు పేర్కొన్నారు.

నిషేధిత గుట్కా పట్టివేత

ఇచ్చోడ, జూన్ 14 : అక్రమంగా తరలిస్తున్న నిషేధిత గుట్కా స్వాధీనం చేసుకున్నట్లు ఎస్ఐ నరేష్ తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం.. శుక్రవారం సాయంత్రం మండలకేంద్రంలోని శివాజీ చౌక్ వద్ద బస్సులో నుంచి ఒక వ్యక్తి సంచి పట్టుకొని దిగి అనుమానాస్పదంగా కనిపించాడని తెలిపారు. అతని వద్దకు వెళ్లి అతనిని విచారించి బ్యాగ్ను తెరిచి చూడగా అతని వద్ద నిషేధిత గుట్కా సితార్ టొబాకో ప్యాకెట్లు లభించాయని తెలిపారు. వీటి విలువ సుమారు రూ.8,475 ఉంటుందని తెలిపారు. నింధితుడు సయ్యద్ కాషిఫ్ అని తెలిపాడన్నారు. అతన్ని అదుపులోకి తీసుకొని విచారణను ప్రారంభించినట్లు ఎస్ఐ తెలిపారు.

ప్రభుత్వ పాఠశాలల్లోనే చేర్పించాలి

నిర్మల్ అర్బన్, జూన్ 14 : విద్యార్థులను ప్రభుత్వ పాఠ శాలల్లోనే చేర్పించాలని వార్డు కౌన్సిలర్ మేడారం అపర్ణ ప్రదీప్ అన్నారు. శుక్రవారం నిర్మల్ పట్టణంలోని ప్రభుత్వ బాలకల సోమ్వార్పేట్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు నోట్ బుక్లను, ఏకరూప దుస్తులను పంపిణీ చేశారు. కార్యక్రమంలో పాఠశాల ప్రదానోపాధ్యాయులు మూడారపు పరమేశ్వర్, ఉపాధ్యాయులు తదితరులున్నారు.

రిమ్స్ కార్మికుడు మిస్సింగ్

ఎదులాపురం, జూన్ 14 : ఈనెల 6వ తేదీన ఇంటి నుంచి సాయంత్ర 4 గంటలకు బయటికి వెళ్లి వస్తానని చెప్పి పట్టణం లోని ఖుర్షీద్నగర్కు చెందిన నలగంటి రాజు(30) ఇప్పటి వరకు రాకపోవడంతో మిస్సింగ్ కేసు నమోదు చేసినట్లు టూ టౌన్ ఎస్ఐ లాల్సింగ్ నాయక్ తెలిపారు. చుట్టుపక్కల వెతికిన దొరకకపోవడంతో శుక్రవారం కుటుంబ సభ్యులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్న ట్లు ఎస్ఐ తెలిపారు. రాజు రిమ్స్లో పారిశుధ్య కార్మికుడిగా పనిచేస్తు ఉండే వాడఅని తెలిపారు.

నిషేధిత గుట్కా గోదాములపై దాడులు

ఎదులాపురం, జూన్ 14 : ఆదిలాబాద్ పట్టణంలోని వన్ టౌన్, రూరల్ పరిధిలోని చాంద వద్ద నిషేధిత గుట్కా గోదాములపై సీసీఎస్ టీం, స్థానిక పోలీసులు శుక్రవారం దాడులు నిర్వహించారు. వన్ టౌన్ పరిధిలోని మథురా జిన్నింగ్ మిల్లులోని గోదాములో రూ.4.20లక్షల విలువగల ప్రభుత్వం నిషేదించిన గుట్కా బ్యాగులను స్వాధీనం చేసు కున్నారు. ఈ మేరకు నిర్వాహకుడు అయిన మహ్మద్ జీషాన్పై కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ కె సత్య నారాయణ తెలిపారు. అలాగే రూరల్ పోలీస్ స్టేషన్ పరిధి లోని చాంద సమీపంలోని షమ్ముకు చెందిన గోదా ము లో రూ.3,50,000 నిలువ ఉంచిన నిషేదిత గుట్కాను స్వాధీనం చేసుకున్నామని రూరల్ఎస్ఐ ముజాహిత్ తెలిపారు.

వేణుగోపాలకృష్ణకు సన్మానం

నిర్మల్ చైన్గేట్, జూన్ 14: నిర్మల్ ప్రభుత్వ దవాఖాన వైద్యాధికారి వేణుగోపాలకృష 56 సార్లు రక్తదానం చేసి స్ఫూర్తి ప్రదాత అయ్యారు. ప్రపంచ రక్తదాన దినోత్సవం సందర్భంగా నిర్మల్ వైద్య కళాశాల దవాఖానలో డీఎంహెచ్వో ధన్రాజ్ ఆయనను అభినందించి బహుమతి అందజేశారు. వేణుగోపాలకృష్ణ ఇప్పటికే ఎన్నో జాతీయ, రాష్ట్ర స్థాయి అవార్డులు అందుకున్నారు. ఇంతేగాక నటుడిగా, దర్శకుడు, నిర్మాతగా నంది అవార్డులు అందుకున్నారు. కార్యక్రమంలో జిల్లా ఉప వైద్యాధికారి రాజేందర్, వైస్ ప్రిన్సిపాల్ శ్రీనివాస్, ఎంసీహెచ్ హెచ్వోడీ డాక్టర్ సరోజ, బ్లడ్ బ్యాంక్ ఇన్చార్జి డాక్టర్ మాధవి, వైద్యులు దశరథ్, సురేశ్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

ఉషా పోటీల్లో క్రీడాకారులకు పతకాలు

ఎంపికైన క్రీడాకారులు

భైంసా, జూన్ 14 : కర్ణాటక రాష్ట్రంలో శ్రీ గౌరీ శంకర్ కళ్యాణ్ మంటప్, బీవీవీ సంఘ ఇంజినీ రింగ్ కళాశాల క్యాంపస్, బాగల్కోటలో ఖేలో ఇండియా సౌత్ జోన్ ఉషా ఉమెన్స్ పోటీలు స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియా వారి ఆధ్వ ర్యంలో ఉషా అసోసియేషన్ ఆఫ్ ఇండియా వారు ఈ నెల 10 నుంచి 13 తేదీ వరకు ఈ పోటీ లు నిర్వహించారు. ఈ పోటీల్లో రాష్ట్రం నుంచి 80 మంది వివిధ విభాగాల్లో క్రీడాకారులు పాల్గొ న్నారు. నిర్మల్ జిల్లా ఖేలో ఇండియా శిక్షణ కేంద్రం నుంచి తొమ్మిది మంది క్రీడాకారులు పాల్గొన్నారు. ఇందులో 4 కాంస్య పతకాలు సాధించారని ఖేలో ఇండియా శిక్షణ కేంద్రం శిక్ష కుడు శ్రీరాముల సాయికృష్ణ తెలిపారు. పతకాలు సాధించిన క్రీడాకారులు జియాస్ట సీనియర్ విభా గంలో ఎల్ రాజశ్రీ కాంస్య పతకం, 42 కేజీల జూనియర్స్ విభాగంలో జే ప్రణతి కాంస్య పతకం, 45 కేజీల సీనియర్ విభాగంలో ఏ ప్రతిక్ష కాంస్య పతకం, 52 కేజీల సీనియర్ విభాగంలో ఎండీ అస్మా కాంస్య పతకాలు సాధించారు. పత కాలు సాధించిన క్రీడాకారులకు రూ. 2 వేల చొప్పున స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండి వారి నుంచి క్యాష్ అవార్డును అందుకున్నారు. అలాగే ఏ మృ ణాళిని 7వ స్థానం, జీ అనన్య 8వ స్థానం, ఎస్ విద్య 9వ స్థానం, బీ విజేత 9వ స్థానాలు సాధిం చారు. పతకాలు సాధించిన క్రీడాకారులు త్వరలో జాతీయ స్థాయి ఖేలో ఇండియా ఉమెన్స్ ఉషా పోటీలలో పాల్గొననున్నట్లు తెలిపారు. జిల్లా క్రీడల అధికారి ఎంఏ నఫేఖాన్, జిల్లా మార్షల్ ఆర్ట్స్ శిక్షకుడు తేజెందర్ సింగ్ భాటియా, కే. శ్రీకాంత్, శివరాజ్ గౌడ్, నితిన్ గౌడ్, లింగం పత కాలు సాధించిన విద్యార్థులను అభినందించారు.

బాహుబలి ఐపీవోకి హ్యుందాయ్!

సెబీకి దరఖాస్తు చేసుకునే యోచనలో సంస్థ

ముంబై, జూన్ 14: ఆటోమొబైల్ దిగ్గ జాల్లో ఒకటైన హ్యుందాయ్ మోటర్ ఇండియా. .స్టాక్ మార్కెట్లోకి అడుగుపెట్టడా నికి సిద్ధమైనట్లు తెలుస్తున్నది. మెగా బాహు బలి ఐపీవోకి రావడానికి స్టాక్ మార్కెట్ నియంత్రణ మండలి సెబీకి దరఖాస్తు చేసు కునే యోచనలో సంస్థ ఉన్నట్లు సంబంధిత వర్గాలు వెల్లడించాయి. ఈ ఐపీవో ద్వారా కనీ సంగా 3 బిలియన్ డాలర్లు(రూ.25 వేల కోట్లు) నిధులను సేకరించాలని సంకల్పిం చింది. ఈ ఐపీవోకి సెబీ అనుమతిస్తే..దేశీయ స్టాక్ మార్కెట్ చరిత్రలో ఇదే అతిపెద్ద ఐపీవో కానున్నది. ఇప్పటి వరకు ప్రభుత్వరంగ సంస్థ ఎల్ఐసీ సేకరించిన 2.7 బిలియన్ డాలర్లు అత్యధికం. అలాగే దేశీయ పారిశ్రా మిక రంగంలో ఇదొక మైలురాయిలా నిలువ నున్నదని, ముఖ్యంగా రెండు దశాబ్దాల తర్వాత ఐపీవోకి రాబోతున్న ఆటోమొబైల్ సంస్థ హ్యుందాయ్ కావడం విశేషం. ఈ ఆఫర్ ఫర్ సేల్ రూట్లో 14 కోట్ల నుంచి 15 కోట్ల షేర్లను బహిరంగ మార్కెట్లో విక్రయిం చాలని హ్యుందాయ్ యోచిస్తున్నది.

అయోనిక్5 కార్ల రీకాల్

ఇంటిగ్రేటెడ్ చార్జింగ్ కంట్రోల్ యూని ట్లో సాంకేతిక సమస్యలు రావడంతో 1,744 యూనిట్ల అయోనిక్5 వాహనాలను రీకాల్ చేస్తున్నట్లు శుక్రవారం ప్రకటించింది. జూలై 21, 2022 నుంచి ఏప్రిల్ 30, 2024లో తయారైన ఈ మాడళ్లలో 12వీ బ్యాటరీ డిచార్జి అవుతుండటమే ఇందుకు కారణమని వెల్లడించింది.

కలవరపెడుతున్న వాణిజ్యలోటు

గత నెలలో 23.78 బిలియన్ డాలర్లుగా నమోదు



ఎగుమతులు గత నెలలో ఆశాజ నక పనితీరు కనబరిచాయి. మిగతా నెలల్లో కూడా ఇదే ట్రెండ్ను కొనసా గించే అవకాశాలున్నాయి. వాణిజ్యలోటు కల వరపెడుతున్నప్పటికీ ప్రపంచ దేశాల్లో అత్యధిక వృద్ధిని నమోదు చేసుకుంటున్నది భారతే కావ డంతో భవిష్యత్తులో దేశీయంగా డిమాండ్ పెరిగే అవకాశాలున్నాయి. లోటు పెరిగిందని కలవరపడాల్సిన అవసరం లేదు.

- సునీల్ బర్త్వాల్, వాణిజ్య శాఖ కార్యదర్శి

న్యూఢిల్లీ, జూన్ 14: గత కొన్ని నెలలుగా రెండంకెల స్థాయిలో వృద్ధిని కనబరిచిన దేశీయ ఎగుమతులు మళ్లీ నీరసించాయి. గత నెలకుగాను దేశీయ ఎగుమతులు 9.1 శాతం వృద్ధితో 38.13 బిలియన్ డాలర్లకు చేరుకు న్నాయి. కేంద్ర ప్రభుత్వం శుక్రవారం విడు దల చేసిన నివేదికలో ఈ విషయాన్ని వెల్లడిం చింది. ఇదే నెలలో దిగుమతులు 7.7 శాతం అధికమై 61.91 బిలియన్ డాలర్లకు చేరుకు న్నాయి. దీంతో వాణిజ్యలోటు(ఎగుమతులు, దిగుమతుల మధ్య వ్యత్యాసం) ఏడు నెలల గరిష్ఠ స్థాయి 23.78 బిలియన్ డాలర్ల వద్ద ముగిసింది. అక్టోబర్ 2023లో నమోదైన 31.46 బిలియన్ డాలర్ల వాణిజ్య లోటు తర్వాత ఇదే గరిష్ఠ స్థాయి కావడం విశేషం. ఇంజినీరింగ్, ఎలక్ట్రానిక్స్, ఫార్మాస్యూటికల్స్, టెక్స్టైల్స్, ప్లాస్టిక్ రంగాలు ఆశాజనక పనితీరు కనబర్చడం వల్లనే ఎగుమతుల్లో ఈ మాత్ర మైన వృద్ధిని సాధించాయి.

ఆభరణాల ఎగుమతులు డౌన్

ఆభరణాల ఎగుమతులు తగ్గుముఖం పట్టాయి. మే నెలలో జెమ్స్ అండ్ జ్యూవెల్లరీ ఎగుమతులు 4.95 శాతం తగ్గి రూ.20,713.37 కోట్లకు పరిమితమైనట్లు జెమ్ అండ్ జ్యూవెల్లరీ ఎక్స్పోర్ట్ ప్రమోషన్ కౌన్సిల్(జీజేఈపీసీ) వెల్లడించింది. క్రితం ఏడాది ఇదే నెలలో రూ.21,795.65 కోట్లు(2,646.92 మిలియన్ డాలర్లు) విలు వైన ఆభరణాలు ఎగుమతయ్యాయి. కానీ, బంగారు ఆభరణాల ఎగుమతులు ఏడాది ప్రాతిపదికన 13 శాతం ఎగబాకి రూ. 5,507.71 కోట్లకు చేరుకోగా, వెండి ఆభర ణాల ఎగుమతులు కూడా రెండింతలు పెరిగి రూ.665 కోట్ల నుంచి రూ.1,103.72 కోట్లకు చేరాయని వెల్లడించింది.

- చమురు దిగుమతులు ఏడాది ప్రాతిపది కన 28 శాతం పెరిగి 20 బిలియన్ డాలర్లకు చేరుకున్నాయి. ఏప్రిల్-మే మధ్యకాలంలో ఇవి 36.4 బిలియన్ డాలర్లుగా ఉన్నాయి.
- పసిడి దిగుమతులు 3.69 బిలియన్ డాలర్ల నుంచి 3.33 బిలియన్ డాలర్లకు పడిపోయాయి.
- అలాగే ప్రస్తుత ఆర్థిక సంవత్సరం తొలి రెండు నెలల్లో ఎగుమతులు 5.1 శాతం పెరిగి 73.12 బిలియన్ డాలర్లకు చేరు కోగా, దిగుమతులు 8.89 శాతం అధి కమై 116 బిలియన్ డాలర్లుగా నమోద య్యాయి. వాణిజ్యలోటు 42.88 బిలి యన్ డాలర్లు.
- సేవల ఎగుమతులు 26.99 బిలియన్ డాలర్ల నుంచి 30.16 బిలియన్ డాల ర్లకు పెరిగాయి.
- ప్రధానంగా భారత్ నుంచి అమెరికా, నెదర్లాండ్స్, యూఏఈ, మలేషియా, బ్రిటన్ దేశాలకు వస్తువులు ఎగుమతి అవుతున్నాయి.

వాణిజ్య

HYSEA Hyderabad Software Enterprises Association

ఐటీ అభివృద్ధికి హైసియా కార్యాచరణ

హైదరాబాద్ సిటీబ్యూరో, జూన్ 14 (నమస్తే తెలంగాణ): హైదరాబాద్ కేంద్రంగా సాఫ్ట్వేర్ కార్యకలాపాలు నిర్వహిస్తున్న కంపెనీల అభివృద్ధే లక్ష్యంగా హైదరాబాద్ సాఫ్ట్వేర్ ఎంటర్ ప్రైస్యూర్స్ అసోసియేషన్(హైసియా) ప్రత్యేక కార్యాచరణను రూపొందిం చింది. ఇటీవల కొత్తగా ఏర్పాటైన హైసియా మేనేజ్మెంట్ కమిటీ నాలుగు ప్రధాన అంశాలతో రెండేండ్ల కాలానికి సంబంధించిన ప్రత్యేక రోడ్ మ్యాప్ను ప్రకటించింది. మెంటర్ ఎంగేజ్మెంట్, ప్యూచర్ రెడినెస్, థాట్ లీడర్షిప్, గవ ర్నమెంట్ రిలేషన్స్ అండ్ పాలసీ అంశా లతో వ్యూహాత్మక విజన్ 2024-26ను రూపొందించింది. మెంబర్ ఎంగేజ్మెం ట్లో భాగంగా ఐటీ కంపెనీలు కార్పొ రేట్ సామాజిక బాధ్యత కార్యక్రమంలో భాగంగా విద్య, పర్యావరణం, ఆరోగ్య విభాగాల్లో పనిచేసేలా చర్యలు తీసుకో వాలని సూచించింది. అదేవిధంగా స్టార్ట ప్లను ప్రోత్సహించడం, భవిష్యత్తు అవ సరాలకు అనుగుణంగా నైపుణ్యాలను పెంచేలా చర్యలు తీసుకోవడం, ఐటీ పరిశ్రమకు అవసరమైన అంశాలపై ప్రభుత్వంతో ఎప్పటికప్పుడు చర్చిం చడం వంటి అంశాలు ప్రధాన అజెం డాగా హైసియా ఈ కార్యాచరణను రూపొందించింది.

టీ హబ్లో మొబిలిటీ చాలెంజ్

హైదరాబాద్ సిటీబ్యూరో, జూన్ 14 (నమస్తే తెలంగాణ): దేశీయ ఆటోమొ బైల్ దిగ్గజం మారుతి సుజుకీతో కలిసి టీ హబ్.. మొబిలిటీ చాలెంజ్ను నిర్వహిస్తు న్నది. ఆటోమొబైల్ రంగంలో ఉన్న స్టార్టప్లను ప్రోత్సహించ డంతో పాటు ఎంపిక చేసిన స్టార్టప్లకు మార్కెట్పై అవగాహన కల్పించడం, వ్యాపార, వాణిజ్య ప్రణాళికలను మెరుగుపర్చి మార్కెట్ లోకి వెళ్లేందుకు సిద్ధం చేసేలా ఇంక్యుబే టర్తో సహాయ సహకారాలను అందిం చనున్నారు. ప్రధానంగా అత్యాధునిక టెక్నాలజీలైన వీడియో ఎనలిటిక్స్, కృత్రిమ మేధస్సు, ఎంఎల్, డాటాఎనలి టిక్స్లో స్టార్టప్ కార్యకలాపాలు నిర్వహి స్తున్న వారికి ప్రాధాన్యత ఉంటుందని, ఆసక్తి ఉన్న వారు ఈ లింకు (https: // bit.ly/3xjuO8B) దరఖాస్తు చేసుకోవాలని నిర్వాహకులు తెలిపారు.

సూచీలు ఆల్టైమ్ హై

ముంబై, జూన్ 14: తీవ్ర ఒడుదొడుకుల మధ్య దేశీయ స్టాక్ మార్కెట్లు సరికొత్త స్థాయి లను అధిరోహించాయి. శుక్రవారం ఉదయం నష్టాల్లో ట్రేడైనా.. ఆఖర్లో మాత్రం లాభాలనే అందుకున్నాయి. దీంతో బాంబే స్టాక్ ఎక్స్ఛేంజ్ (బీఎస్ఈ) ప్రధాన సూచీ సెన్సెక్స్ 181.87 పాయింట్లు లేదా 0.24 శాతం పెరిగి 77వేలకు సమీపంలో మునుపెన్నడూ లేనివిధంగా 76,992.77 వద్ద ముగిసింది. అయితే ఒకానొక దశలో 77,081.30 స్థాయిని తాకింది. ఇక నేషనల్ స్టాక్ ఎక్స్ఛేంజ్ (ఎన్ఎస్ఈ) సూచీ నిఫ్టీ కూడా 66.70 పాయింట్లు లేదా 0.29 శాతం అంది పుచ్చుకొని క్రితమెన్నడూ లేనట్టుగా 23,465.60 వద్ద నిలిచింది. ఇంట్రా-డేలో 23,490.40 స్థాయిదాకా వెళ్లింది. కాగా, ఈ వారం మొత్తంగా సెన్సెక్స్ 299.41 పాయింట్లు, నిఫ్టీ 175.45 పాయింట్లు పుంజుకున్నాయి. మహీంద్రా అండ్ మహీంద్రా, టైటాన్, హెచ్డీఎఫ్సీ బ్యాంక్, రిలయన్స్ ఇండస్ట్రీస్, అల్ట్రాటెక్ తదితర షేర్లు మదుపరులను ఆకట్టుకున్నాయి.

రూ.435 లక్షల కోట్ల సమీపానికి..

బీఎస్ఈలో నమోదైన సంస్థల మార్కెట్ విలువ ఆల్టైమ్ హైని తాకుతూ శుక్రవారం రూ.435 లక్షల కోట్లను సమీపించింది. తొలి సారి రూ.4,34, 88,147.51 కోట్ల వద్ద స్థిర పడింది. గత మూడు రోజుల్లోనే రూ.7.93 లక్షల కోట్లు పెరగడం గమనార్హం. ఎన్ఎస్ఈ లోని మదుపరుల సంపద కూడా రికార్డు స్థాయిల్లోనే కదలాడుతున్నది.

అంబుజాకు పెన్నా కిక్కు

పెన్నా సిమెంట్ను కొన్న నేపథ్యంలో అంబుజా సిమెంట్ షేర్ల విలువ బీఎస్ఈలో 1.90 శాతం, ఎన్ఎస్ఈలో 1.36 శాతం చొప్పున పెరిగింది. కంపెనీ మార్కెట్ విలువ రూ.3,115.85 కోట్లు ఎగిసి బీఎస్ఈలో రూ.1,66,741.14 కోట్లకు చేరింది.

బాబోయ్.. ఆర్థిక మోసాలు

- సగం మంది భారతీయులు నష్టపోయినవారే
- లోకల్సర్కిల్స్ సర్వేలో వెల్లడి

ముంబై, జూన్ 14: గడిచిన మూడు సంవత్సరాల్లో 47 శాతం మంది భారతీ యులు ఒకటి లేదా అంతకంటే ఎక్కువ ఆర్థిక మోసాల బారినపడ్డారని శుక్ర వారం విడుదలైన ఓ సర్వే తెలియజే సింది. యూపీఐ, క్రెడిట్ కార్డ్ మోసాలే అధికంగా జరిగాయని పేర్కొన్నది. దేశ వ్యాప్తంగా 302 జిల్లాల నుంచి 23,000 మంది అభిప్రాయాలతో లోకల్సర్కిల్స్ ఈ సర్వేను చేప ట్టింది. వీరిలో సగం మందికిపైగా తమ క్రెడిట్ కార్డులపై దేశ, విదేశీ వ్యాపారులు/వెబ్సైట్లు అనధి కారిక చార్జీలను వేసినట్టు చెప్పారని వెల్ల డించింది. ఇక సర్వేలో పాల్గొన్నవారిలో 43 శాతం మంది తాము లేదా తమ కుటుంబ సభ్యులు క్రెడిట్ కార్డ్ లావాదే వీల్లో మోసపోయామని, 36 శాతం మంది యూపీఐ లావాదేవీల్లో నష్టపో యామన్నారు.

‘రిటైల్ ఇన్వెస్టర్లకు ఈక్విటీలే మేలు’

న్యూఢిల్లీ, జూన్ 14: రిటైల్ ఇన్వెస్టర్లకు మ్యూచువల్ ఫండ్ మార్గంలో ఈక్విటీ మార్కె ట్లలో పెట్టుబడులే ఉత్తమమని నేషనల్ స్టాక్ ఎక్స్ఛేంజ్ (ఎన్ఎస్ఈ) చీఫ్ ఆశిశ్కుమార్ చౌహాన్ సూచించారు. ఇటీవల కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్, ప్రధాన ఆర్థిక సలహ